ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಲಿ

6ನೇ ಅಡ್ಡ ರಸ್ತೆ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560003

**KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD**

Malleshwaram, Bengaluru-560003

2025-26 ರ ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಮಾದರಿ ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆ

# S. S. L.. C MODEL QUESTION PAPER-2025-26

ವಿಷಯ: ಪ್ರಥಮ ಭಾಷೆ - **తెలుగు**

## Subject : First Language – TELUGU

**ಸಮಯ : 3 ಗಂಟೆ 15 ನಿಮಿಷಗಳು ]** **ವಿಷಯದ ಕೋಡ್: 04-L**

**ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ]** **Subject Code : 04-L**

**CCE-RF : ಶಾಲಾ ವಿದ್ಯಾರ್ಥಿಗಳು / Regular Fresh**

---

<u>విద్యార్థులకు సాధారణ సూచనలు :</u>

1. ఈ ప్రశ్నపత్రిక 45 ప్రశ్నలు కల్గియున్నది.

2. ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.

3. కుడివైపు మార్జిన్లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు/మార్కులను సూచించును.

4. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ట సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

I క్రింది ప్రశ్నలకు నాలుగు జవాబులు ఇవ్వబడినది .అందులో సరైన జవాబును ఎన్నుకొని క్రమాక్షరంతో పాటు రాయండి? 6 X 1=6

1) అత్యద్భుతం- ఇది ఈ సంధి అగును

ఎ)గుణ సంధి బి)సవర్ణదీర్ఘ సంధి సి)వృద్ధి సంధి డి) యణాదేశ సంధి

2) చరణముద్రలు ఇది ఈ సమాసమగును

ఎ) ద్విగు సమాసము బి)తత్పురుష సమాసము సి)ద్వంద్వ సమాసము డి ) కర్మధారయ సమాసము

3) నందన -ఇది ఈ గణ మగును

ఎ) మ గణం బి) భ గణం సి) త గణం డి) న గణం

4) చేతన్ ,చేన్, తోడన్ ,తోన్ -ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

ఎ) తృతీయా బి)చతుర్థి సి) పంచమీ డి)షష్ఠి

5) మహాభారతంలోని భాగాలను ఇలా పిలుస్తారు

ఎ) కాండలు బి) స్కంధములు సి)పర్వములు డి) సర్గలు

6) మిక్కిలి, చేయి, తొండము-లకు నానార్థములు ఇచ్చు పదం

ఎ) వరం బి)నరం సి)సరం డి)కరం

II క్రింది వానికి పద సంబంధాలను రాయండి 4 X 1 =4

7) ఆ, ఈ, ఏ,లు -త్రికములు;ఇ ,టి, తి, లు--------

8) ప్రయోజనం X నిష్ప్రయోజనం; వివేకం X ----------

9) స్థిరం-తిరం ; కుడ్యం - ----------

10) గంధం =సువాసన ;తృణము= --------

III క్రింది వానికి ఒక వాక్యంలో జవాబులు రాయండి 7 x 1=7

11) బ్రహ్మపుత్రి ఎవరు?

12) చంద్రకేదారంలో చీకటి ఏమి చేసింది?

13) ఎలాంటి భూషణం నిజమైన భూషణం?

14) కల్పనా చావ్లా తల్లిదండ్రులు ఎవరు?

15) వాణిజ్యవేత్త ఎలాంటి వాడు?

16) యువకులు ఏ లక్షణాలకు ప్రతీకలు?

17) తండ్రి కోసం తన యవ్వనాన్ని ధార పోసినది ఎవరు?

IV క్రింది వానికి మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి. 10 X 2=20

18) గంగా తుంగలో ఏ విధంగా సమాన గౌరవాన్ని పొందాయి?

19) చీకట్లు లోకానికి ఏ విధంగా అందాన్ని గూర్చాయి?

20) కుంతీదేవి ఎలాంటి పుత్రులను కన్నది?

21) కణ్వుడు ఎలాంటి తపస్వి?ఆయన ఏ పాశాన్ని తెంచుకోలేకపోయాడు?

22) ఏ ఏ విషయాల యందు మిత వ్యయాన్ని పాటించాలి?

23) ఆదాయ సేకరణ అనగా ఏమిటి?

24) సాహిత్య కళాభిజ్ఞతను ఎలా పొందవచ్చు?

25) తెలుగువారి జీవితంలో ఏవి తొంగి చూస్తూ ఉంటాయి?

26) ఎంతో గొప్ప సంస్కృతి సాంప్రదాయం ఉన్న దేశం మనదని ఎలా చెప్పగలవు?

27) సూరన కవితా లక్షణము లేమిటి?

V క్రింది కవి, కాలం, రచన మరియు బిరుదాదులను తెలపండి. 2 x 3=6

28) దేవులపల్లి రామానుజరావు

29) ఎర్రా ప్రెగ్గడ

VI క్రింది పద్యపాదమునకు గురు లఘువులు గుర్తించి గణవిభజన చేసి లక్షణాలను తెలపండి

1 x 3=3

30) ఆకాశమ్మది చీకటిల్లు శశి తారార్కావలుల్ మిన్గురుల్

VII క్రింది అలంకారమును వివరించండి 1 X 3=3

31) అయ్యె నిమిష నది రత్నాకరమున కేగెడు భంగిన్

VIII క్రింది వానిలో ఏదేని ఒక సామెతను వివరించండి 1 X 3=3

32) కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ

(లేదా)

పేదవాని కోపం పెదవికి చేటు

IX క్రింది సందర్భములను వివరించండి 6 X 3=18

33) పటు దుష్ట భాషలు వర్జింపవలదు

34) మీరెల్ల నా చేతిలోని వార చెప్పనేల

35) ఎవడింక వదిలింపగననో పెడు మోహ బంధముల్

36) సన్మాన వేదిక సంతాప వేదికగా మారింది

37) కంబార గారి విశిష్ట సాహితీ ప్రతిభను రూపొందించింది

38) దేశభాషలందు తెలుగు లెస్స అను నానుడి ఎరుగరా!

X క్రింది పద్యానికి సారాంశాన్ని రాయండి 1 X 4=4

39) ఓహో కృషివల! ఓ కష్టజీవి!
పడు దున్ని వేయుమా పల్లేరు పొదలు!
పరికించి తీయుమా మెరక పల్లములు!
పండించి తీయుమా గుండె పండుగలు

XI క్రింది పద్యానికి పాదభంగం లేకుండా రాయండి 1 X 4=4

40) చదువది ఎంత కలిగిన------------------భాస్కరా

(లేదా)

తనకు గాని ధనంబదేల---------------- ఈశాన సోమేశ్వరా!

XII క్రింది ప్రశ్నలకు 8 లేదా 10 వాక్యాలలో జవాబులు రాయండి 2 X 4=8

41) వాత్సల్యం పాఠ్యభాగ సారాంశం రాయండి

(లేదా)

ఆవు దూడకు చెప్పిన హితవచనాలను తెలపండి

42) కలహ కారణం పార్టీ ఆధారంగా భీముని వృత్తాంతాన్ని వివరించండి

(లేదా)

భీముని చంపడానికి దుర్యోధనుడు చేసిన ప్రయత్నాలను వివరించండి

XIII. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి దిగువున ఇచ్చిన ప్రశ్నలకు జవాబును రాయండి 1x 4=4 (2+2)

43) శరీరం పసితనం నుంచి కుర్రతనానికి మార్పు చెందుతున్నప్పుడు వ్యక్తిత్వం వికసిస్తుంది .తమకు ఇష్టమైన అంశాన్ని ఎంచుకొని గురు సమక్షంలో విద్యార్థులు చేస్తూ ఉన్నత లక్ష్యం ఏర్పరుచుకునే దశ అది.ప్రపంచంలో ఏదైనా సాధించగలం అన్న దృఢవిశ్వాసంతో సముద్రమంతా విశాలమైన భావాలతో ఆకాశమే హద్దుగా సాగే ఎగిసిపడే అల లాంటి వయసు అది. వాల్మీకి రాముడు ప్రశాంతతతో కూడిన హుందాతనాన్ని పోతన కృష్ణుడి అల్లరి చేష్టలను చదువరుల కళ్ళకు కట్టి మనసున నాటిన వయసది.

ప్రశ్నలు:

అ) వ్యక్తిత్వం ఎప్పుడు వికసిస్తుంది?

ఆ) కృష్ణుడి అల్లరి చేష్టలను తెలుగువారి గుండెల్లో రాసినది ఎవరు?

XIV. క్రింది వానిలో ఒక లేఖ గురించి రాయండి 1 X 5=5

44) మీ గ్రామానికి విద్యుత్ కొరత సమస్యను పరిష్కరించమని కోరుతూ సంబంధిత అధికారికి లేఖ రాయండి

(లేదా)

ఇటీవల నీవు చూసిన విహారయాత్ర విశేషాలను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

XV. క్రింది వానిలో ఒక దానికి 15 వాక్యాలు మించకుండ వ్యాసం రాయండి 1 X 5=5

45) బాల కార్మిక వ్యవస్థ -నిర్మూలన

(లేదా)

జాతీయ సమైక్యత

-----------#-------------